జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
శనివారం 24 , ఏప్రిల్, 2025
www.prajajyothinews.com



## సమర్థవంతంగా పనిచేసే కార్యదర్శులే కావాలి

- బాధ్యతతో పని చేయకపోతే వెళ్లిపోవాల్సిందే
- గ్రామాభివృద్ధికి కార్యదర్శి అత్యంత కీలకం
- కోమటిరెడ్డి రాజ్‌గోపాల్‌రెడ్డి





### జిల్లా రైతులను ప్రత్యామ్నాయ..

# పంటల వైపు మళ్ళించాలి

- ప్రత్యామ్నాయ పంటల సాగు, ప్రకృతి వ్యవసాయం పట్ల జిల్లా రైతులను ప్రోత్సహించాలి
- వరి, పత్తి వంటి సంప్రదాయ పంటలే కాకుండా, కూరగాయలు, పండ్ల తోటలు, వాణిజ్య పంటలు
- సాగు చేయడం, ప్రకృతి వ్యవసాయం చేసేలా రైతులకు పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలి
- రైతు ఉత్పత్తి సంస్థల ఏర్పాటు, మరింత మంది అభ్యుదయ రైతులను తయారు చేయడం పై దృష్టి సాధించాలి
- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్గొండ మే 23(ప్రజాజ్యోతి ప్రతినిధి): ప్రత్యామ్నాయ పంటల సాగు, ప్రకృతి వ్యవసాయం పట్ల జిల్లా రైతులను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. వరి, పత్తి వంటి సంప్రదాయ పంటలే కాకుండా, కూరగాయలు, పండ్ల తోటలు, వాణిజ్య పంటలు సాగు చేయడం, ప్రకృతి వ్యవసాయం చేసేలా రైతులకు పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలన్నారు. శుక్రవారం ఉదయాదిత్య భవన్లో వ్యవసాయ శాస్త్రవేత్తలు, అభ్యుదయ రైతులు, వ్యవసాయ అధికారులతో రానున్న వానకాలం వ్యవసాయ సాగు సంసిద్ధత పై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు క్రమం తప్పకుండా పండించే వరి, పత్తి వంటి పంటల వల్ల అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రత్యేకించి వరిలో శ్రమ ఎక్కువ, ఆదాయం తక్కువగా ఉండడం, పంట అమ్మకంలో నాణ్యతా ప్రమాణాలు పాటిం ఓచకపోవడం, అకాల వర్షాల వంటి అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. వీటన్నిటిని దృష్టిలో ఉంచుకుని జిల్లా రైతులను ప్రత్యామ్నాయ పంటల వైపు మళ్ళించాలని, ముఖ్యంగా కంది, కూరగాయలు, పండ్ల తోటలు,అధిక ఆదాయం ఇచ్చే వాణిజ్య పంటలవైపు వారిని మళ్లించాలని తెలిపారు. వీటితోపాటు, ప్రకృతి వ్యవసాయం పై ఎక్కువ దృష్టి కేంద్రీ కరించేలా రైతులకు అవగాహన కల్పించాలని, రైతు ఉత్పత్తి సంస్థల ఏర్పాటు, మరింత మంది అభ్యుదయ రైతుల ను తయారు చేయ డం పై దృష్టి సాధించాలని కోరారు. ఉద్యాన పంటలు, నూతన వంగడాల సాగుకు సంబంధించి ప్రతి 2 మండలా

## రైతులకు ఇబ్బందులు కలిగిస్తే కఠిన చర్యలు

- చివరి గింజ వరకు మద్దతు ధర అందిస్తాం
- హమాలీలను పెద్ద ఎత్తున ఏర్పాటు చేసి ధాన్యం కొనుగోలు చేయాలి
- యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు

పోచంపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రాలలో పర్యటించిన కలెక్టర్



## నిడమనూరులో దొంగల భీభత్సం

-వ్యవసాయ మోటార్ల కేబుల్ వైర్లు టార్గెట్,
-సుమారు 250మోటార్లు సంబంధించిన కేబుల్ వైరు చోరీ..
-సుమారు వాటి విలువ రూ.4.5లక్షలు విలువపై చిలుకు
-ఉదయం రెక్కీ..రాత్రి దొంగతనాలు
-గ్రామాల్లో పోలీస్ పెట్రోలింగ్ పెంచాలని ప్రజల వేడుకోలు



## మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పీసీసీ కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్



భువనగిరి,మే 23 (ప్రజాజ్యోతి) తెలంగాణ రాష్ట్ర రోడ్డు భవనాల మరియు సినీ ఆటోగ్రాఫీ శాఖ మాత్యులు శ్రీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి జన్మదిన సందర్భంగా హైదరాబాద్ మినిస్టర్ కోటర్స్ లో మంత్రి,కోమటిరెడ్డి వెంకటరెడ్డి ని,పిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ ఆధ్వర్యంలో పూలమాల శాలువాలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజే యడం జరిగింది. అనంతరం భువనగిరి జిల్లాకేంద్రం లోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్ మరియు పండ్లు పంపిణీ చేయడం

# జిల్లా రైతులను ప్రత్యామ్నాయ..

# పంటల వైపు మళ్ళించాలి

**ప్రత్యామ్నాయ పంటల సాగు, ప్రకృతి వ్యవసాయం పట్ల జిల్లా రైతులను ప్రోత్సహించాలి**

**వరి, పత్తి వంటి సంప్రదాయ పంటలే కాకుండా, కూరగాయలు, పండ్ల తోటలు, వాణిజ్య పంటలు సాగు చేయడం, ప్రకృతి వ్యవసాయం చేసేలా రైతులకు పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలి**

**రైతు ఉత్పత్తి సంస్థల ఏర్పాటు, మరింత మంది అభ్యుదయ రైతులను తయారు చేయడం పై దృష్టి సాధించాలి**

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**







**నల్గొండ మే 23(ప్రజాజ్యోతి ప్రతినిధి):** ప్రత్యామ్నాయ పంటల సాగు, ప్రకృతి వ్యవసాయం పట్ల జిల్లా రైతులను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. వరి, పత్తి వంటి సంప్రదాయ పంటలే కాకుండా, కూరగాయలు, పండ్ల తోటలు, వాణిజ్య పంటలు సాగు చేయడం, ప్రకృతి వ్యవసాయం చేసేలా రైతులకు పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలన్నారు. శుక్రవారం ఉదయాదిత్య భవన్లో వ్యవసాయ శాస్త్రవేత్తలు, అభ్యుదయ రైతులు, వ్యవసాయ అధికారులతో రానున్న వానకాలం వ్యవసాయ సాగు సంసిద్ధత పై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు క్రమం తప్పకుండా పండించే వరి, పత్తి వంటి పంటల వల్ల అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రత్యేకించి వరిలో శ్రమ ఎక్కువ, ఆదాయం తక్కువగా ఉండడం, పంట అమ్మకంలో నాణ్యతా ప్రమాణాలు పాటిం ఓచకపోవడం, అకాల వర్షాల వంటి అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. వీటన్నిటిని దృష్టిలో ఉంచుకుని జిల్లా రైతులను ప్రత్యామ్నాయ పంటల వైపు మళ్ళించాలని, ముఖ్యంగా కంది, కూరగాయలు, పండ్ల తోటలు,అధిక ఆదాయం ఇచ్చే వాణిజ్య పంటలవైపు వారిని మళ్లించాలని తెలిపారు. వీటితోపాటు, ప్రకృతి వ్యవసాయం పై ఎక్కువ దృష్టి కేంద్రీకరించేలా రైతులకు అవగాహన కల్పించాలని, రైతు ఉత్పత్తి సంస్థల ఏర్పాటు, మరింత మంది అభ్యుదయ రైతుల ను తయారు చేయడం పై దృష్టి సాధించాలని కోరారు. ఉద్యాన పంటలు, నూతన వంగడాల సాగుకు సంబంధించి ప్రతి 2 మండలాలను కలిపి ఒక క్లస్టర్ ఏర్పాటు చేసి మార్కెటింగ్ కు ప్రోత్సాహం కల్పించేలా నెల లోపు ప్రతిపాదనలు సమర్పించాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. పంటల సాగు, అధిక దిగుబడులు సాధించే అంశాలపై వచ్చేవారం అవగాహన సదస్సులు నిర్వహించాలని ఆదేశించారు. వ్యవసాయ రంగంలో అద్భుతమైన ఫలితాలు సాధించేందుకు రైతులు, శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులు, ప్రభుత్వం సమగ్రమైన ఆలోచనతో ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందని మాజీ శాసనసభ్యులు, కట్టంగూరు రైతు ఉత్పాదక సంస్థ వ్యవస్థాపకులు నంద్యాల నరసింహారెడ్డి అన్నారు. వివిధ రకాల పంటల సాగు, ప్రకృతి వ్యవసాయంలో అద్భుతాలు సాధిస్తున్న అభ్యుదయ రైతులు మరి కొంతమంది అభ్యుదయ రైతులను తయారు చేయాలని, రైతులలో వ్యాపార దృక్పథం పెరగాల్సిన అవసరం ఉం దని, రైతులు పండించిన పంటలకు పటిష్ట మార్కెట్ వ్యవస్థ ఉండాలని, మధ్యదళారీ వ్యవస్థ తగ్గాలని అన్నారు. వ్యవసాయంలో ఉత్పాదకత పెరిగి పెట్టుబడి తగ్గేలా చూడాలన్నారు. ప్రతి పంటకు పట్టిష్టమైన మార్కెట్ వ్యవస్థను ఏర్పాటు చేయటమే కాకుండా, సూక్ష్మ పరిశ్రమలు, ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేయడం వల్ల రైతులు పండించిన పంటలకు విలువ ఆధారిత సౌకర్యం కలుగుతుందన్నారు. జిల్లాలో గడచిన 10 సంవత్సరాలలో నీటిపారుదల సౌకర్యాలు పెరిగినందున రైతులు వరి వైపు కాకుండా ఇతర ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని కోరారు. చందంపేట అభ్యు దయ రైతు పద్మా రెడ్డి మాట్లాడుతూ సేంద్రియ ఎరువులతో పంటలు పండించడం, సంప్రదాయ పద్ధతిలో భూగర్భ జలాలు పెంచేందుకు కందకాల తవ్వకం, ఉధ్యాన, కూరగాయల పంటల వల్ల గడిచిన 10, 15 సంవత్సరాల నుండి వ్యవసాయంలో తాను అద్భుతమైన ఫలితాలు సాధిస్తున్నానని, గత 14 సంవత్సరాలుగా పంటలకు ఎలాంటి రసాయన ఎరువులు వినియోగించలేదని తెలిపారు. వరి ద్వారా రైతులకు ఎలాంటి పకృతి వ్యవసాయ జిల్లా స్థాయి కమిటీ సభ్యులు అంజిరెడ్డి మాట్లాడుతూ తాను గడిచిన పది సంవత్సరాల నుండి ఏలాంటి పురుగుమందులు, ఎరువులు వాడకుండా సాధారణ పంటలతో పాటు, పనస, మామిడి , చెమ్మ వంటి కూరగాయలను పండిస్తున్నానని, రైతు స్వయం సమృద్ధి సాధించడంతోపాటు, ఆరోగ్యం, స్వచ్ఛమైన, అత్యుత్తమ పోషక విలువలు కలిగిన పంటలను పండిన దగ్గరగా వెళ్ళిన తాను హైదరాబాదు నుండి తన సొంత గ్రామానికి వచ్చి ఆవులతో, దేశవాళి విత్తనాలను వినియోగించి ప్రకృతి వ్యవసాయం చేసిన తర్వాత తన ఆరోగ్యం బాగు పడిందని, పత్తి, వరి పంటలను, ఇతర పంటలను సైతం ఎలాంటి రసాయన మందులు వాడకుండా పంటలను పండిస్తున్నానని, తన దగ్గర వినియోగదారులు వంద రూపాయల విలువచేసే వ్యవసాయ ఉత్పత్తులను కూడా 200 ఇచ్చి కొంటున్నారని, వ్యవసాయం ద్వారా జీవన విధానాన్ని మార్చుకునే విధంగా రైతులు,ప్రజలను తయారు చేయాల్సిన అవసరం ఉందని, గత ఐదు సంవత్సరాలలో తాను ఎరువులు పురుగు మందుల పై 10 రూపాయలు ఖర్చు చేయలేదని చండూరు మండలం, జక్కులవారి గూడెం కు చెందిన ప్రకృతి వ్యవసాయ రైతు జక్కుల వెంకటేష్ అన్నారు. వ్యవసాయంపై ఉన్న మక్కువతో వచ్చిన ప్రభుత్వ ఉద్యోగాన్ని సైతం వదులుకొని గ్రామానికి వచ్చి ముందుగా సెమి ఆర్గానిక్ వ్యవసాయం చేస్తూ తర్వాత పూర్తిగా సేంద్రీయ వ్యవసాయంపై దృష్టి సారించానని, మార్కెటింగ్ చేసుకునే అవకాశం ఉన్న ప్రతి రైతు సేంద్రియ వ్యవసాయం చేయాలని నిడమనూరు మండలం, గుంటుపల్లి కి చెందిన రైతు నవీన్ రెడ్డి అన్నారు. తానొక్కడినే సేంద్రీయ వ్యవసాయం చేయటమే కాకుండా, గ్రామాన్ని మొత్తాన్ని సేంద్రియ గ్రామంగా మార్చాలని కంకణం కట్టుకున్నట్లు తెలిపారు. మందులు, స్ప్రేయర్లు, ట్రాక్టర్లు అన్ని ఏర్పాటు చేసుకుని గోదాం కూడా కట్టించుకుని రైతుకు అన్ని సులభంగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు నవీన్ రెడ్డి తెలిపారు. కృషి విజ్ఞాన కేంద్రం కో-ఆర్డినేటర్ శ్రీనివాస్, అభ్యుదయ రైతులు కోట్టం సత్తిరెడ్డి, శ్రీనివాసరావు, మందడి గోపాల్ రెడ్డి, పల్లె జగన్, కనగల్ రాంరెడ్డి, బొడ్డుపల్లి ఈదయ్య, పెద్దఊర పాత ఎల్లయ్య, ఐలాపురం వెంకన్న తదితరులు నూతన పద్ధతిలో పండిస్తున్న ఉద్యాన, కూరగాయల సాగు, పామాయిల్ తోటల పెంపకం, ప్రకృతి వ్యవసాయం, లాభాలు, దిగుబడులు తదితర అంశాలపై వివరించారు. జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్, ఉద్యాన శాఖ అధికారి అనంతరెడ్డి, తదితరులు ఈ సదస్సుకు హాజరయ్యారు. కూరగాయల సాగు సాగు, పామాయిల్ పై రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన కరపత్రాన్ని, బుక్ లెట్ ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.











# మారుతున్న కాలానికి తగ్గట్టు బోధనా పద్ధతి మెరుగుపరచుకోవాలి..!

- ఆంగ్ల మద్యానికి అధిక ప్రాధాన్యతనిస్తూ, గణితంలో చతుర్విధ ప్రక్రియలు నేర్పాలి
- ప్రాథమిక స్థాయి నుండి ఏ ఐ పట్ల అవగాహన కల్పించాలి
- జిల్లా విద్యాశాఖ అధికారి బొల్లారం బిక్షపతి



**మిర్యాలగూడ, మే 23,( ప్రజాజ్యోతి ):** మారుతున్న కాలానికి అనుగుణంగా ఆధునిక,సాంకేతిక బోధనా పద్ధతులు ఉపాధ్యాయులు అలవర్చుకోవాలని అందుకు ఉపాధ్యాయ శిక్షణా తరగతులు ఉపయోగపడతాయని జిల్లా విద్యాశాఖాధికారి బొల్లారం బిక్షపతి అన్నారు మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న మిర్యాలగూడ,దామరచర్ల, అడవిదేవులపల్లి మండలాల ఉపాధ్యాయ శిక్షణా కేంద్రాలను శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాశాఖ ఆదేశానుసారం పాఠశాల పునః ప్రారంభానికి ముందే ప్రతి ఉపాధ్యాయుడు ఐదు రోజులు శిక్షణ పొంది ఉండాలని పేర్కొన్నారు. శిక్షణ అంశాలను ఉపాధ్యాయుల నుండి అడిగి తెలుసుకుని, సమాధానాలు రాబట్టారు. శిక్షణలో ఉపాధ్యాయులకు అందుతున్న వసతులు, భోజనం సౌకర్యాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రాథమిక స్థాయిలోనే గుణాత్మక విద్యను అమలుపరిచి తల్లిదండ్రుల కోరిక మేరకు ఆంగ్ల మాధ్యమమునకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. మాతృభాష తెలుగులో విద్యార్థులందరూ ధారాళంగా చదవడం రాయడం వంటి నైపుణ్యాలు మెరుగు పరిచేందుకు ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాలన్నారు. ప్రాథమి స్థాయి పూర్తి అయ్యేనాటికి గణితంలో చతుర్విధ ప్రక్రియలు ప్రతి విద్యార్థి కి రావాలని, ఆ విధంగా విద్యార్థులను తయారు చేయటం ఉపాధ్యాయులు బాధ్యతగా భావించాలన్నారు. జూన్ 6 నుండిఉపాధ్యాయులందరూ బడిబాటలో పాల్గొని ఆవాస ప్రాంతంలో ఉన్న బడిఈడు విద్యార్థుల తల్లిదండ్రులను కలిసి నాణ్యమైన విద్యపై భరోసా కల్పించి నమోదు చేయించాలనిఆదేశించారు. ముఖ్యంగా మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా ఏఐ ( ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ) గురించి ప్రాథమిక స్థాయి నుండి విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. ఏఐ ఉపయోగించి విద్యార్థులు అభ్యసన సామర్థ్యాలను ఎలామెరుగుపరుచుకోవాలో విద్యార్థులకు ఉపాధ్యాయులు వివరించాలన్నారు. వారి వెంట మండల విద్యాధికారులు లావూరి బాలు, ఎం బాలాజీ నాయక్, ఆర్ వరలక్ష్మి, రిసోర్స్ పర్సన్స్ తదితరులు పాల్గొన్నారు.



# ఆపరేషన్ కగార్ పేరిట నరమేధాన్ని వెంటనే ఆపాలి

- ఎన్కౌంటర్ పై సుప్రీం జడ్జితో విచారణ జరిపించాలి
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జూలకంటి



**మిర్యాలగూడ, మే 23,( ప్రజాజ్యోతి ):** ఆపరేషన్ కగార్ పేరిట ఛత్తీస్ ఘడ్ లో జరుగుతున్న నరమేధాన్ని ప్రభుత్వం వెంటనే ఆపాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలోని స్థానిక సిపిఎం కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఆపరేషన్ కగార్ పేరుతో ప్రభుత్వం నరమేధం సాగిస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎంతోమంది మావోయిస్టులు చనిపోయారన్నారు. ఆపరేషన్ కగార్ పేరిట సృష్టించే నరమేదాన్నిసిపిఎం పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. కగార్ ఆపరేషన్ ను వెంటనే ఆపి అక్కడ ఉన్న మిలిటరీ,పోలీసు బలగాలను వెనక్కి పిలిపించుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివాసీ ప్రజల కోసం పోరాటాలు చేస్తున్న వారిని ప్రభుత్వం దుర్మార్గం గా చంపడం హేమమైన చర్య అన్నారు. చర్చలకు వస్తామని మావోలు సానుకూలంగా స్పందించినప్పటికీ కేంద్ర ప్రభుత్వం అదేమీ పట్టించుకోకుండా కక్షపూరితంగా ఎన్ కౌంటర్ చేయడం సరైనది కాదన్నారు. అడవిలో ఉన్నవారు ప్రజల కోసం పోరాడుతున్నారే తప్ప వ్యక్తిగత హింస చేయడం లేదన్నారు. వారిని దేశద్రోహులుగా, ఉగ్రవాదులుగా కాల్చి చంపడం సరైనది కాదన్నారు. అడవిలో ఉన్న సహజ వనరులు, ఖనిజ సంపద నిక్షేపాలు కాజేసి బడా కంపెనీలకు అప్పజెప్పడం కోసం ప్రభుత్వం ఈ చర్యలకు దిగిందని విమర్శించారు. కాశ్మీర్ పర్యటనలో ఉన్న 27 మందిని ఉగ్రవాదులు హత్య చేస్తే,హత్య చేసిన ఉగ్రవాదులను కేంద్రం ఇప్పటివరకుపట్టుకోలేదని, ఆక్రమిత కాశ్మీర్ ను స్వాధీనపరచుకోలేదని ఎద్దేవా చేశారు. ఏం సాధించారని యుద్ధం ఆపేశారని ప్రశ్నించారు. దేశంలో ప్రజాస్వామ్యం ఖూనీ అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆపరేషన్ కగార్ పై సుప్రీంకోర్టు జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఎన్ కౌంటర్ విషయాలను ప్రజలకు, అఖిలపక్షానికి వివరించాలని, పార్లమెంట్లో చర్చించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, సిపిఎం వన్, టూ టౌన్ కార్యదర్శులు డా. మల్లు గౌతమ్ రెడ్డి, బావాండ్ల పాండు, జిల్లా కమిటీ సభ్యులు రవి నాయక్, వినోద్ నాయక్, హమాలీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు తిరుపతి రామ్మూర్తి, నాయకులు కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి

**చండూరు మే 23 (ప్రజా జ్యోతి)** చండూరు మాజీ సర్పంచ్ కోడి గిరిబాబు, కూతురి వివాహ వేడుకకి మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, హాజరై వధూవరులను ఆశీర్వదించడం జరిగింది . ఈ కార్యక్రమంలో టస్మా జిల్లా అధ్యక్షుడు కోడి శ్రీనివాసులు పట్టణ అధ్యక్షుడు అనంత చంద్రశేఖర్ గౌడ్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ దోటి సుజాత వెంకటేష్ యాదవ్, జనార్ధన్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# వర్షిత్ రెడ్డి కి ఘనంగా సన్మానం

## చండూరు పట్టణ అధ్యక్షుడు పందుల సత్యం గౌడ్



**చండూర్ మే 23 (ప్రజా జ్యోతి):** భారతీయ జనతా పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులుగా 2 వ సారి నియమితులై డాఎం నాగం వర్షిత్ రెడ్డి. శుక్రవారం బిజెపి చండూరు పట్టణ అధ్యక్షుడు పందుల సత్యం గౌడ్ స్వగృహం కు వచ్చిన సందర్భంగా వర్షిత్ రెడ్డి ని ఘనంగా సన్మానించ జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి జిల్లా కోశాధికారి పక్కీరు మోహన్ రెడ్డి, బిజెవైఎమ్ రాష్ట్ర నాయకులు పిన్నింటి నరేందర్ రెడ్డి, బిజెవైఎమ్ జిల్లా కార్యదర్శి గుండ్లపల్లి శాంతి స్వరూప్, బిజెపి పట్టణ కోశాధికారి సాగర్ పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



**మునుగోడు: మే,23, (ప్రజా జ్యోతి)** మండల కేంద్రంలో ని ఎస్సీ కాలనీకి చెందిన పందుల గాలయ్య కుమారుడు అయినా నరసింహ దురదశ శాతం యాక్సిడెంట్లో మరణించడం జరిగింది అందుకుగాను పట్టణ అధ్యక్షులు ఆరెళ్ళ సైదులు, ఎమ్మెల్యే గారి స్ఫూర్తితో బాధిత కుటుంబాని పరమర్శిం చి మ నో ధైర్యాన్ని కోల్పోకుండా తన వంతు ఆర్థిక సహాయంగా 5000 రూపాయలు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమానికి మాజీ సర్పంచ్ మిర్యాల వెంకన్న, పందుల పాండు, గిరి, సైదులు తదితరులు పాల్గొన్నారు

# సంపూర్ణత సాకారమే విద్యా లక్ష్యం

- విద్యాభివృద్ధికి కృషి చేయాలి
- మండల విద్యాధికారి సలీం షరీఫ్



**కోదాడ టౌన్, మే 23 (ప్రజా జ్యోతి):** విద్యార్థుల్లో దాగి ఉన్న అంతర్గత సంపూర్ణతను సాకారం చేయడమే విద్యా లక్ష్యం మని మండల విద్యాధికారి, కోర్స్ కోఆర్డినేటర్ మహమ్మద్ సలీం షరీఫ్ తెలిపారు. శుక్రవారం కోదాడ బాలుర ఉన్నత పాఠశాలలో కోదాడ మండల ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న ఐదు రోజుల శిక్షణ కార్యక్రమంలో నాలుగవ రోజు శిక్షణలో ఆయన మాట్లాడారు. విద్యార్థులకు ఆసక్తికరంగా, అర్థవంతంగా బోధన జరిపేందుకు , ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక భాషా గణిత భావనలను కృత్యాధార పద్ధతిలో విద్యార్థులకు నేర్పేందుకు, నూతన సాంకేతికతను ఉపయోగించి బోధనను మరింత సులువుగా, అర్థవంతంగా చేసేందుకు అందిస్తున్న ఈ శిక్షణను ఉపయోగించుకోవాలని ఉపాధ్యాయులను కోరారు. తెలుగు, ఆంగ్లం, గణితం, పరిసరాల విజ్ఞానంతో పాటు ఉపాధ్యాయుల సామర్థ్యాన్ని పెంపొందించేలా శిక్షణ ఉంటుందన్నారు. విద్యార్థుల స్థాయికి అనుగుణంగా బోధనను ఆసక్తికరంగా చేస్తూ ప్రభుత్వ బడులను బలోపేతం చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ మార్కండేయ, ఉపాధ్యాయులు ఖాజామీయా, వేణు కుమార్, శ్రీనివాసరెడ్డి, డిఆర్పీ అనిల్ కుమార్, ఎమ్మార్పీలు రామా నాయక్, వేణుబాబు, పద్మ, రవిచందర్, అజీముద్దీన్, సుమయ్య పర్వీన్, అంకులయ్య, స్రవంతి, సీఆర్పీలు సురేష్, సీతారాం,శ్రీనివాస్, సుజాత, చారి తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత



**నాంపల్లి, మే, 23(ప్రజాజ్యోతి):** ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరమని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కత్తి రవీందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ పూల వెంకటయ్య అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం మండలంలోని వివిధ గ్రామాల లబ్ధిదారులకు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. పేదలకు కార్పొరేట్ స్థాయిలో వైద్యం అందించేందుకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో ఆసరగా నిలుస్తుందన్నారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు గజ్జల శివారెడ్డి, స్థానిక పట్టణ అధ్యక్షుడు పానగంటి వెంకటయ్య గౌడ్, బట్టు జగన్ యాదవ్, తాజా మాజీ సర్పంచ్ చందు యాదవ్, మాల్ మార్కెట్ డైరెక్టర్ పూల యాదగిరి, చిలుకూరి బిక్షం, కోరే కిషన్, జంపాల సైదులు, సంఘం గణేష్, పంగ కొండయ్య, గాదేపాక నాగరాజు, చత్రపతి, కోరె శివ, జాల ముత్తయ్య, స్వామి, ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

# ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టిన లారీ.. ఒకరు మృతి



**చౌటుప్పల్, మే 23 ( ప్రజా జ్యోతి ) :** లారీ ద్విచక్ర వాహనాన్ని ఢీకొని ద్విచక్ర వాహనపై వెళ్తున్న వ్యక్తి మృతి చెందిన సంఘటన చౌటుప్పల్ లోని వలిగొండ రోడ్డు భారత్ పెట్రోల్ బంక్ సమీపంలో శుక్రవారం చోటుచేసుకుంది. సీఐ మన్మధ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం... అల్లాపురం గ్రామానికి చెందిన గూడూరు బుచ్చి రెడ్డి (59) ద్విచక్ర వాహనంపై పక్కిర్ అల్వల్ రెడ్డి తో కలిసి వివాహానికి వెళ్తుండగా లారీ వెనుక నుండి ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది. ద్విచక్ర వాహనంలో వెనుక కూర్చున్న గూడూరు బుచ్చిరెడ్డి అక్కడికక్కడే మృతి చెందారు. ద్విచక్ర వాహన నడుపుతున్న ఫకీర్ అల్వాల్ రెడ్డికి స్వల్ప గాయాలయ్యాయి. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చౌటుప్పల్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి మృతుని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నామని సీఐ మన్మధ కుమార్ తెలిపారు.

# బదిలీపై వెళ్తున్న తాసిల్దార్ కు సన్మానం



**నాగారం మే 23 ప్రజా జ్యోతి.** నాగారం మండలం తాసిల్దారుగా బ్రహ్మయ్య పనిచేసి ఇటీవల బదిలీపై యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కు బదిలీ కాగా శుక్రవారం నాగారం మండల తాసిల్దార్ కార్యాలయం డిప్యూటీ తాసిల్దార్ షాహిని బేగం ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి ఉద్యోగికి బదిలీ సహజమే అని అన్నారు. ఇక్కడ పని చేసిన ప్రజలకు మెరుగైన పౌర సేవలు అందించాలని అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మారయ్య మండల వ్యవసాయ అధికారి కృష్ణ కాంత్ మండల ప్రణాళిక సంఘం అధికారి చింతామణి రమేష్ హసిప్ మహేశ్వరి శోభ సతీష్ వెంకన్న అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఇబ్బందులు కలిగిస్తే కఠిన చర్యలు

- చివరి గింజ వరకు మద్దతు ధర అందిస్తాం
- హమాలీలను పెద్ద ఎత్తున ఏర్పాటు చేసి ధాన్యం కొనుగోలు చేయాలి
- యాదాద్రిభువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు పోచంపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రాలలో పర్యటించిన కలెక్టర్



**భూదాన్ పోచంపల్లి, మే 23 (ప్రజాజ్యోతి)** ధాన్యం కొనుగోలులో రైతులకు ఇబ్బందులు కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు హెచ్చరించారు. శుక్రవారం రోజున భూదాన్ పోచంపల్లి మండల పరిధిలోని జూలూరు, ముక్తాపూర్, జిబ్లక్ పల్లి, దంతూర్, శివారెడ్డి గూడెం పిఎసిఎస్, ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ పర్యటిస్తూ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ పర్యటనలో భాగంగా కలెక్టర్ జూలూరు పిఎసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రంలో జాలి మిషన్



పనిచేయకపోవడం వలన కలెక్టర్ సంబంధిత అధికారిపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ సాయంత్రం వరకు జాలి మిషన్ పని చేసేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ధాన్యం తేమశాతం వచ్చిన తర్వాత ధాన్యాన్ని కాంటా వేసి వెంటనే లోడింగ్ చేసి తక్షణమే మిల్లులకు తరలించాలన్నారు. ధాన్యం కొనుగోలు పూర్తి అయిన కేంద్రాలలో ఉన్న హమాలీలను అత్యధికంగా ధాన్యం పండించిన కొనుగోలు సెంటర్లలో ఏర్పాటు చేసి తక్షణమే ధాన్యాన్ని తరలించాలన్నారు. రైతులకు ఎక్కడ కూడా ఇబ్బంది రానివ్వద్దని కలెక్టర్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. అకాల వర్షాలు ఉన్నందున్న ధాన్యం తడవకుండా సరిపడ టార్పాలిన్లు కేంద్రాలలో ఏర్పాటు చేసుకోవాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సంబంధిత అధికారులందరూ నిమగ్నమై కొనుగోలు కేంద్రాల్లో, మిల్లుల వద్ద, ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎప్పటికపుడు పర్యవేక్షిస్తూ ధాన్యం కొనుగోలును మరింత వేగవంతం చేస్తున్నారన్నారు. లారీలు కొరత లేకుండా లారీల సంఖ్య పెంచాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో ఎక్కువ కాంటాలు ఏర్పాటు చేసి ధాన్యం తడవకుండా ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలన్నారు. ధాన్యాన్ని కొనుగోలు చేయడమే కాకుండా రైతుల ఖాతాల్లో 48 గంటల్లోనే డబ్బులు జమ అవుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో డిఎం సివిల్ సప్లై హరికృష్ణ, ఇన్చార్జి డిఎస్ఓ రోజా రాణి, ఎమ్మార్వో శ్రీనివాస్ రెడ్డి, ఆర్ఐ వెంకట్ రెడ్డి, కొనుగోలు కేంద్రం నిర్వాహకులు రైతులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కార్మికులకు దినసరి కూలీ రూ.600 ఇవ్వాలి



**నాంపల్లి, మే,23(ప్రజాజ్యోతి):** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కార్మికులకు రోజు కూలీ రూ.600 ఇవ్వాలని, ఏడాదికి 200 రోజుల పని దినాలు కల్పించాలని ఈనెల 30న కలెక్టరేట్ ముందు నిర్వహిస్తున్న ధర్నాలో ఉపాధి హామీ కార్మికులు ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు నాంపల్లి చంద్రమౌళి పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలో జరుగుతున్న ఉపాధి పనులను పరిశీలించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం గ్రామీణ ఉపాధి చట్టాన్ని ఎత్తివేయాలని కుట్ర చేస్తున్నదన్నారు. కూలీల సంఖ్య పెరుగుతుంటే బడ్జెట్లో నిధులు మాత్రం తగ్గిస్తున్నారని ఆవేదన వెలిబుచ్చారు. ఈ సంవత్సరం 2.50 లక్షల కోట్ల రూపాయలు కేటాయించాలని అడిగితే రూ. 86 లక్షల కోట్లు మాత్రమే కేటాయించారని అన్నారు. రాష్ట్రంలో ఆరు కోట్ల పని దినాలు అవసరం ఉంటే మూడు కోట్ల పని దినాలు మాత్రమే కల్పించిందని మిగతా పని దినాలు కూలీలు ఏం చేయాలని ప్రశ్నించారు. కొత్త కొత్త జీవోలు తెచ్చి ఉపాధి హామీని, అందులో పని చేస్తున్న కూలీలను ఇబ్బందుల పాలు చేస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా పెండింగ్ లో ఉన్న వేతనాలు విడుదల చేయాలని, కొత్త జాబ్ కార్డులు ఇవ్వాలని, పని ప్రదేశంలో త్రాగునీరు , నీడకు టెంట్ , మెడికల్ కిట్టు వంటి సౌకర్యాలు కల్పించాలని, భార్యాభర్తలకు గడ్డపార, తట్ట , పార , కొడవలి, గొడ్డలి వంటి పనిముట్లు ఇవ్వాలని, సమ్మర్ అలవెన్స్ ఇవ్వాలని, నాలుగు కిలోమీటర్ల దాటితే లోకల్ ఆటో చార్జీలు చట్ట ప్రకారం ఇవ్వాలని, ఆధార్ కార్డు ఆన్లైన్ పేమెంట్ చెల్లింపులు, కొలతలు ఆధారంగా వేతనాలు ఇచ్చే పద్ధతి రద్దు చేయాలని, ఫీల్డ్ అసిస్టెంట్లకు పెండింగ్ వేతనాలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మికులు నున్నగోకుల మారయ్య, నాంపల్లి సాలమ్మ, లక్ష్మమ్మ అలివేలు, బుచ్చమ్మ, కలమ్మ సుగుణమ్మ, ముత్తమ్మ, అందాలు పద్మ ఎల్లమ్మ నరసమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పుట్టినరోజు వేడుకలు



**చిట్యాల మే 23(ప్రజా జ్యోతి)** రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి జన్మదిన వేడుకలను చిట్యాల మాజీ మున్సిపల్ చైర్మన్ చిన్న వెంకటరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిట్యాల సెంటర్లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పలువురు నాయకులతో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ మాజీ చైర్మన్ పలువురు నాయకులు మాట్లాడుతూ 5 సార్లు ఎమ్మెల్యేగా,2 సార్లు మంత్రిగా,ఒకసారి ఎంపీ గా గెలిచిన చరిత్ర మంత్రి వెంకట్ రెడ్డిదే నని తెలంగాణ స్వరాష్ట్ర పోరాటంలో పాల్గొని యావత్ తెలంగాణ ప్రజలకోసం మంత్రి పదవికే రాజీనామా చేసిన గొప్ప చరిత్ర వెంకట్ రెడ్డి దేన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రెండవసారి అధికారంలోకి వచ్చాక వెంకట్ రెడ్డి సీఎం కావాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. చిట్యాల పట్టణంలో ని జాతీయ రహదారి 65 పై నిర్మిస్తున్న ఫ్లైఓవర్ నిర్మాణంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అండర్ పాస్ లను పెంచాలని ఈ విషయమై స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం,మంత్రి వెంకట్ రెడ్డి కలిసి సమస్య పరిష్కారం అయ్యేలా పోరాటం చేస్తామని తెలిపారు. చిట్యాల పట్టణ ప్రజల భద్రత కోసం కృషి చేయాల్సిన అవసరం ప్రతి ఒక్కరి పైన ఉందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు పోకల దేవదాస్, మాజీ ఏఎంసీ చైర్మన్ కాటం వెంకటేశం, మండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీనరసింహ, పట్టణ అధ్యక్షులు చిన్న మల్లయ్య, మాజీ ఎంపీటీసీ ఎద్దులపూరి కృష్ణ, ఆర్యవైశ్య సంఘం జిల్లా మాజీ అధ్యక్షులు వనమా వెంకటేశ్వర్లు, మాజీ జెడ్పిటిసి శేపూరి యాదయ్య, కౌన్సిలర్లు బెల్లి సత్తయ్య, కోనేటి కృష్ణ, రేముడాల లింగస్వామి, నాయకులు ఎస్కే ఇబ్రహీం, ఎల్ల మల్లేష్, బొబ్బలి రాంరెడ్డి, జంపాల వెంకన్న, కోమటిరెడ్డి రామిరెడ్డి, సాగర్ల గోవర్ధన్,బోడ శ్రీను,సిలివేరు శేఖర్, దేశపాక రాజేష్, పాల శివ, బూడిద లింగస్వామి, సంతు సింగ్, పలువురు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచే విధంగా ప్రయత్నం చేయాలి: రాధారెడ్డి

## బడిబాట కార్యక్రమం లో ఉపాధ్యాయులు ఇంటింటికి వెళ్లాలి



**చిట్యాల మే 23(ప్రజా జ్యోతి)** ఉపాధ్యాయులు శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోవాలని ఏపీఎస్ డి రాధారెడ్డి అన్నారు. చిట్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్నటువంటి శిక్షణ కార్యక్రమంలో నాలుగో రోజు ఆమె పాల్గొని మాట్లాడుతూ శిక్షణ తరగతులలో నేర్చుకున్నటువంటి అంశాలను పాఠశాలలో విధిగా అమలయ్యే విధంగా చూడాలని విద్యార్థుల అభ్యున్నతికి ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాలని ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్నటువంటి సౌకర్యాలు ఉచిత పాఠ్యపుస్తకాలు,నోట్ బుక్స్,ఉచిత యూనిఫాం, మధ్యాహ్నం భోజనము, పాఠశాలలో నిర్వహించే బోధనేతర కార్యక్రమాల గురించి తల్లిదండ్రులకు తెలియజేయాలని సూచించారు. బడిబాట కార్యక్రమంలో విద్యార్థుల సంఖ్యను ప్రతి పాఠశాలలో పెంచే విధంగా ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు కృషి చేయాలని ఇంటింటికి వెళ్లి తల్లిదండ్రులకు మన పాఠశాల మీద ఒక మంచి అభిప్రాయం ఏర్పడే విధంగా పిల్లలను పాఠశాలకు పంపించే విధంగా బాధ్యత వహించాలని తెలియజేశారు. అనంతరము జిల్లా విద్యాధికారి బొల్లారం బిక్షపతి మాట్లాడుతూ ఈ శిక్షణ ద్వారా ప్రతి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు తమ బోధన అభ్యసన కార్యక్రమాలను మెరుగుపరచుకోవాలని తరగతుల, సబ్జెక్టుల వారిగా ప్రతి ఉపాధ్యాయుడు విద్యా ప్రమాణాలు కనీస అభ్యాసన సామర్థ్యాలు తెలుసుకోవాలని వాటిక అనుగుణంగా బోధన అభ్యసన కార్యక్రమాలు నిర్వహించాలని విద్యార్థులకు పరిసరాల అనుసంధానం చేస్తూ నేర్చుకునే విధంగా నైపుణ్యాలు పెంపొందించాలని విద్యార్థులను మానసికంగా శారీరకంగా సంసిద్ధులు ఉండే విధంగా తీర్చిదిద్దాలని కోరారు. ప్రతి ఉపాధ్యాయుడు శిక్షణ ద్వారా నేర్చుకున్నటువంటి అంశాలను పాఠశాలలు అమలు చేస్తూ పాఠశాల అభివృద్ధికి విద్యార్థుల ప్రగతికి కృషి చేయాలని అన్నారు జూన్ నెల ఆరో తేదీ నుండి నిర్వహించేటటువంటి బడిబాట కార్యక్రమంలో ప్రతి గ్రామంలో పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు ఇంటింటా తిరిగి విద్యార్థుల తల్లిదండ్రులను కలిసి పిల్లలను మన పాఠశాలలో చేరే విధంగా బాధ్యత వహించాలని తల్లిదండ్రులకు మన పాఠశాలపై నమ్మకం కలిగే విధంగా అభ్యాసన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి పానుగోతు సైదా నాయక్, రిసోర్స్ పర్సన్ కరుణాకర్,అశోక్ రెడ్డి,అంజయ్య, రెహానా కౌసర్,విజయ్, కృష్ణ పాల్గొన్నారు

# బ్యాంకు ఖాతాదాలకు సాదారణ ప్రజలకు అవగాహన సదస్సు



**చింతపల్లి మే 23 (ప్రజాజ్యోతి)** భారతీయ రిజర్వ్ బ్యాంక్ అఫ్ ఇండియా నుండి 2021 నుండి ప్రతి సంవత్సరం ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాన్ని నిర్వహిస్తోంది. ఆర్థిక అక్షరాస్యత కేంద్రాలు, బ్యాంకులు, ఆర్థిక అక్షరాస్యత సమాచారాన్ని వ్యాప్తి చేయాలని మరియు ఖాతాదారులకు మరియు సాధారణ ప్రజలకు బ్యాంక్ అధికారులు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా శుక్రవారం చింతపల్లి మండలం భోత్యతండా ఆర్థిక అక్షరాస్యత కేంద్రం వివిధ గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తుంది. ఈ సంవత్సరం డిజిటల్ లావాదేవీల సౌలభ్యం,డిజిటల్ లావాదేవీల భద్రత మరియు వినియోగదారులకు రక్షణ అనే మొదలగు అంశాలపై అవగాహన కల్పిస్తున్నారు. విఐడిఎస్,ఎస్బిఐ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమం గుర్రంపోడ్, చింతపల్లి కొండమల్లేపల్లి ఈ మూడు మండలాల పరిధిలో అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. డిజిటల్ బ్యాంకింగ్ ద్వారా కలిగే సౌకర్యాలు, డిజిటల్ బ్యాంకింగ్ – సైబర్ భద్రత, అక్రమ లావాదేవీలద్వారా కలుగబోయే నష్టాన్ని పరిమితం చేసుకోవడం, కార్డ్ లావాదేవీలకు పరిమితులు నిర్ణయించుకోవడం, దగాకోరు ఈమెయిల్స్, కాల్స్ మరియు ఎస్ఎమ్ఎస్‌ల పట్ల జాగ్రత్త వహించాలని తెలిపారు. డిజిటల్ బ్యాంకింగ్‌లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు వంటి అంశాల పై అవగాహనా మీటింగుల ద్వారా, పోస్టర్స్ మరియు పాంప్లెట్స్ ద్వారా చైతన్యపరుస్తున్నారు. 18 సంవత్సరాల నుండి 60 సంవత్సర వయసున్న వారికి ఏ బ్యాంకు కు సంబంధించి ఖాతాదారులైన వారికి ఇన్సూరెన్స్ తో పాటు నగదు జమ చేసుకునే విధానాన్ని తెలియపరుస్తున్నారు. సురక్షితమైన నగదు రయిత లావాదేవీలు చేయాలనీ కోరారు. ముద్ర లోను తో పాటు మరే ఇతర లోన్లు పొందాలన్న బ్యాంక్ అధికారులను సంప్రదించాలని కోరారు. సిఎఫ్ఎల్ కౌన్సిలర్స్ గిరి. అంకులమ్మ ,నామని హేమ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# సమర్ధవంతంగా పనిచేసే కార్యదర్శులే కావాలి

- బాధ్యతతో పని చేయకపోతే వెళ్లి పోవాల్సిందే
- గ్రామాభివృద్ధికి కార్యదర్శి అత్యంత కీలకం
- కోమటిరెడ్డి రాజ్‌గోపాల్ రెడ్డి



**చండూరు మే 23 (ప్రజా జ్యోతి):** పంచాయతీ కార్యదర్శుల పనితీరును బట్టి గ్రామాల అభివృద్ధి ఉంటుందని మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. మునుగోడు లోని అధికారిక క్యాంపు కార్యాలయంలో మునుగోడు మండలంలోని గ్రామాల అభివృద్ధి, పంచాయతీ కార్యదర్శుల పనితీరుపై జిల్లా పంచాయతీ అధికారి, మండల అభివృద్ధి అధికారి, మండల పంచాయతీ అధికారి, స్థానిక నాయకులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సమర్థవంతంగా ఎవరు పనిచేస్తున్నారని ఆరా తీశారు. సమర్థవంతంగా పనిచేసే వాళ్ళే ఇక్కడ ఉండాలని, గ్రామాభివృద్ధి విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించే వారు ఇక్కడ ఉండొద్దని కరాకండిగా చెప్పారు. గ్రామాలలో వాతావరణం బాగుండే విదంగా, గ్రామాలు అద్దంలా మెరిసే విధంగా, మురుగు కాలువలు పరిశుభ్రంగా ఉండే విదంగా, కార్యదర్శులు సమర్థవంతంగా పనిచేసేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, ఇన్చార్జి ఎంపీడీవో విజయభాస్కర్, ఎంపీఓ స్వరూప స్థానిక నాయకులు పాల్గొన్నారు.



# ఘనంగా మంత్రి కోమటిరెడ్డి జన్మదిన వేడుకలు



**రామన్నపేట మే 23 ప్రజా జ్యోతి.** హైదరాబాదులో రోడ్డు భవనాలు సినిమా ఆటోగ్రాఫీ శాఖ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి జన్మదిన సందర్భంగా మంత్రి నీ కలిసి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ మాజీ కార్యదర్శి గోదాసు పృథ్వీరాజ్.

## టి జేఎఫ్ రజతోత్సవ సభను జయప్రదం చేయాలి

### టి యు డబ్ల్యూ జే జిల్లా అధ్యక్షుడు జయశంకర్



**చండూరు మే 23 (ప్రజా జ్యోతి):** ఈ నెల 31 న హైదరాబాద్ లోని జలవిహార్ లో జరిగే తెలంగాణ జర్నలిస్ట్ ల ఫోరమ్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలనీ టి యు డబ్ల్యూ జే జిల్లా అధ్యక్షుడు జయశంకర్ జర్నలిస్టు లకు పిలుపునిచ్చారు. శుక్రవారం ఆ సంఘం మునుగోడు నియోజకవర్గస్థాయి సమావేశం చండూరులో మున్సిపల్ కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో టి జే ఎఫ్ కీలక పాత్ర పోషించిందని గుర్తు చేసారు. రాబోయే రోజుల్లో టి జే ఎఫ్ జర్నలిస్టుల హక్కుల సాధన కోసం వారి పక్షాన పోరాటాలు నిర్వహిస్తుందని హామీ ఇచ్చారు. అనంతరం టి జే ఎఫ్ రజతోత్సవ సభ గోడపత్రికను ఆవిష్కరించారు. టి యు డబ్ల్యూ జే నియోజకవర్గ అధ్యక్షుడు బొడ్డు సతీష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు లక్ష్మీకాంత్, నల్లగొండ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గురునాధం, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కోడి రాము, బోయపల్లి రమేష్, గునగంటి యాదయ్య, వరకాల అశోక్, నాగిళ్ల శంకర్, ఇరిగి సుధాకర్, రవి, శంకర్, సురేందర్ రెడ్డి, మొగుదాల శేఖర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# రెండు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

### - ఇరువురిపై కేసు నమోదు





**మిర్యాలగూడ, మే 23,( ప్రజాజ్యోతి ):** మిర్యాలగూడ మండలంలోని తక్కెళ్ళ పహాడ్, కాల్వపల్లి శివార్లలో శుక్రవారం ఉదయం ఎలాంటి అన ుమతులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్లను పట్టుకున్నట్లు రూరల్ ఎస్సై లక్ష్మయ్య తెలిపారు. ఇసుక రవాణాపై నమ్మదగిన సమాచారం మేరకు పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా రెండు ట్రాక్టర్లు వెదురు పోరాటంతో పోలీసులను చూసి డ్రైవర్లు పారిపోయారు. వాటిని స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్ తరలించి విచారించగా, ట్రాక్టర్లు తక్కెళ్ళపాడు గ్రామానికి చెందిన చౌగాని దశరథ, కాల్వపల్లికి చెందిన గోవింద శ్రీనివాస్ లువి గా గుర్తించి ఇరువురి పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. అనుమతులు లేకుండా ఎవరైనా అక్రమంగా ఇసుక రవాణా చేసినట్లయితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# టీ ఎస్ ఆర్ జెసి వెలువడిన ఫలితాల్లో మెరిసిన మట్టిలో మాణిక్యం



**చండూరు మే 23 (ప్రజా జ్యోతి):** నల్గొండ జిల్లా గట్టుప్పల్ మండలం తేరట్ పల్లి గ్రామ వాస్తవ్యులు కట్ట లింగయ్య లలిత దంపతుల కుమార్తె కట్ట చందన బుధవారం తెలంగాణ గవర్నమెంట్ టీ ఎస్ ఆర్ జె సి విడుదల చేసిన ఫలితాలలో ఎం.పీ.సీ.లో స్టేట్ 137 వ ర్యాంకు సాధించారు. కట్ట చందన గట్టుప్పల్ మండలం కేంద్రంలోని కాలూరాం ఘుర్కా విద్యాదాయిని విద్యాలయం పాఠశాలలో పదవ తరగతి (2024 – 2025) వరకు చదువుకుంది. విషయం తెలుసుకున్న పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయ బృందం, తోటి విద్యార్థు, గ్రామ ప్రజలు శుభాకాంక్షలు తెలియజేస్తూ, అభినందించారు.

# అందుబాటులో జిలుగు, జనుము విత్తనాలు: పగిడిమర్రి గిరిబాబు



**చిట్యాల మే 23(ప్రజా జ్యోతి)** చిట్యాల మండలంలోని రైతులకు పచ్చి రొట్టె ఎరువులు అయినా జిలుగు,జనుము విత్తనాలు చిట్యాల సింగిల్ విండో కార్యాలయంలో అందుబాటులో ఉన్నాయని రైతులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకవాలని అవసరం ఉన్న రైతులు తమ యొక్క పట్టాదార్ పాస్ పుస్తకం ,ఆధార్ కార్డు తీసుకొని రాగలరని మీ సంబంధిత వ్యవసాయ విస్తరణ ాధికారి మీ వ్యవసాయ భూమి బట్టి అనుమతి ఇవ్వబడును అని తెలిపారు. ప్రభుత్వ రాయితీని మినహాయించి జిలుగు 30 కేజీల బస్తా రు. 2137. 50,జనుము 40 కేజీల బస్తా రు. 2510/–పచ్చిరొట్ట పంటలను పూత దశలో నేలలో కలియదున్నడం వలన భూమికి నత్రజని స్థిరీకరణ జరిగి నేల భూసారం పెరుగుతుంది అని మండల వ్యవసాయ అధికారి పగిడిమర్రి గిరిబాబు ప్రకటనలో తెలిపారు.

# ఆపరేషన్ కగార్ ను విరమించాలి

## బిఆర్ఎస్ యువజన విభాగం నియోజకవర్గ నాయకుడు గిరి డిమాండ్



**సంస్థాన్ నారాయణపురం, మే 23, (ప్రజాజ్యోతి) :** కేంద్ర ప్రభుత్వం నక్సలైట్ల పై చేపట్టిన ఆపరేషన్ కగార్ ను వెంటనే విరమించుకోవాలని బిఆర్ఎస్ యువజన విభాగం మునుగోడు నియోజకవర్గం రాచకొండ గిరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం నక్సలైట్ల ఏరివేత ముసుగులో నరమేధం సృష్టించడం తగదు అన్నారు. పిడిత, తాడిత ప్రజల పక్షాన పోం ాడుతూ వారికి హక్కులు కల్పిస్తున్న గిరిజనులపై మిలటరీ దాడులు చేసి చంపేయడం సమంజసం కాదన్నారు. దేశంలోని అన్ని వర్గాలు బిజెపి చేపట్టిన ఆపరేషన్ కగార్ ను నిలిపివేయాలని డిమాండ్ చేస్తున్నా పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఆదాని, అంబానీలకు ఆ ప్రాంతాన్ని అప్పగించడానికి కేంద్ర ప్రభుత్వం గిరిజనులను భయ భ్రాంతులకు గురి చేస్తున్నారని విమర్శించారు. వెంటనే ఆపరేషన్ కగార్ ను నిలిపివేసి నక్సలైట్లతో శాంతి చర్చలు జరపాలని రాచకొండ గిరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# అదుపు తప్పి ప్రమాదానికి గురైన పోలీస్ వాహనం




**నాంపల్లి, మే ,23 (ప్రజాజ్యోతి):**మండలంలోని పెద్దాపురం గ్రామ శివారులో శుక్రవారం పోలీస్ వాహనం అదుపు తప్పి ప్రమాదానికి గురైంది. వాహనం వెనుక చక్రం ఒక్కసారిగా పగిలిపోవడంతో వాహనం అదుపు తప్పి రోడ్డు పక్కనే ఉన్న బండ రాళ్లకు ఢీకొ ట్టింది. అదృష్టవశాత్తు పోలీస్ సిబ్బంది స్వల్ప గాయాలతో బయట పడ్డారు. మండల ంలోని నేరళ్లపల్లి గ్రామానికి రాజ్ గోపాల్ రెడ్డి వస్తున్న తరుణంలో బందోబస్తు వెళ్ళిన సందర్భంలో పోలీస్ వాహనం ప్రమాదం చోటు చేసుకున్నట్లు పోలీసులు వెల్లడించారు.

# బాలింత మృతి సంఘటనపై మిర్యాలగూడ శిరీష హాస్పిటల్ పై మెజిస్టేరియల్ విచారణకు ఆదేశం

**- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**- ప్రభుత్వ వైద్యులు రోగులను ప్రైవేటుకు రెఫర్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం: జిల్లా కలెక్టర్**



**నల్గొండ మే 23(ప్రజాజ్యోతి ప్రతినిధి):** గత డిసెంబర్లో కాన్పు కోసం ఆస్పత్రికి వచ్చిన దామరచర్ల మండలం, జైత్రం తండాకు చెందిన అడావత్ రాజేశ్వరికి వైద్య పరీక్షలు నిర్వహించి ఆరోగ్యం సరిగా లేనప్పటికీ సకాలంలో ప్రభుత్వ ఆసుపత్రికి పంపించడం లో నిర్లక్ష్యం వహించి రాజేశ్వరి మృతికి కారణమైన మిర్యాలగూడ శిరీష ఆస్పత్రి పై మెజిస్టీరియల్ విచారణతో పాటు, శాఖా పరమైన విచారణకు ఆదేశిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. గత సంవత్సరం డిసెంబర్లో మృతురాలు రాజేశ్వరి కాన్పు కోసం మిర్యాలగూడలోని శిరీష ఆస్పత్రికి వెళ్లగా, అక్కడ వైద్య పరీక్షలు నిర్వహించిన డాక్టర్ శిరీష చివరి క్షణం వరకు ఆసుపత్రిలో ఉంచుకొని అనంతరం నల్గొండ లోని ప్రభుత్వ ప్రధానాస్పత్రికి పంపించగా, డిసెంబర్ 28 న నల్గొండ ప్రభుత్వ ప్రధానాస్పత్రిలో ప్రసవానంతరం రాజేశ్వరి మృతి చెందిన విషయం తెలిసిందే. రాజేశ్వరి మృతి చెందిన సంఘటనలో నిర్లక్ష్యం వహించిన మిర్యాలగూడ శిరీష ఆస్పత్రి పై మెజిస్టేబుల్ విచారణకు ఆదేశిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ నల్గొండ జిల్లా కేంద్రంలోని ఉదయాదిత్య భవన్లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో మాతృ మరణాలపై నిర్వహించిన సమీక్షసందర్భంగా ఈ కేసు విచారణకు రాగా వైద్యాధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఇలాంటి సంఘటనలు జిల్లాలో పునరావృతం అయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పేషెంట్ల అవగాహన లోపం, నిర్లక్ష్యం, తదితర కారణాలవల్ల మాతృ మరణాలు సంభవించకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అంగన్వాడి కార్యకర్తలు మొదలుకొని, ఆశ ,ఏఎన్ఎం, ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం డాక్టర్లు, సిబ్బంది గ్రామాలలోని గర్భిణీ స్త్రీలు, గర్భిణీ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రసవం సమయంలో చేయించుకునే పరీక్షలు, తదితర అన్ని అంశాల పట్ల వారికి అవగాహన కల్పించాలని అన్నారు. మహిళలు గర్భం దాల్చినప్పటి నుండి ప్రసవమయ్యే వరకు నిరంతరం ఏ ఎన్ సి చెకప్ తో పాటు, ఈడిడీ ప్రకారం సుఖప్రసవం అయ్యేలా చర్యలు తీసుకోవాలని, ఈ మధ్యలో ఏదైనా ఆరోగ్య సమస్య తలెత్తినట్లయితే తక్షణమే చికిత్స అందించాలని, ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం స్థాయిలో సాధ్యం కానట్లయితే ఏరియా ఆసుపత్రులకు రిఫర్ చేయాలని అన్నారు. ప్రభుత్వ వైద్యులు రోగులను ప్రైవేట్ ఆస్పత్రులకు రిఫర్ చేసినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బాల్య వివాహాలు, మూఢనమ్మకాలు, తదితర కారణాలవల్ల ప్రసవమైన తర్వాత మహిళలు మరణిస్తున్నారని, మరికొన్ని కేసుల్లో సరైన చికిత్సలు తీసుకోకపోవడం, పౌష్టికాహార లోపం వల్ల మరణాలు సంభవిస్తున్నాయని, ఈ అంశాల పట్ల ముఖ్యంగా మారుమూల గిరిజన ప్రాంతాలలోని ప్రజలు, గర్భిణీ స్త్రీలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని, ఇందుకుగాను ఆశ, అంగన్వాడి, ఏఎన్ఎంలు ఇల్లిళ్ళు తిరిగి వారికి అవగాహన కల్పించాలన్నారు. మాతృ మరణాలను నివారించేందుకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖకు ఐసిడిఎస్, రెవెన్యూ, పంచాయతీరాజ్ తదితర అన్ని శాఖలు తోడుగా నిలవడంతో పాటు, అవసరమైన అన్ని రకాల సహకారాలు అందిస్తామని తెలిపారు. గ్రామాలలో ఎవరైనా ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులు అమ్ముతున్నట్లు తమ దృష్టికి వస్తే అలాంటి వారిపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి రెవెన్యూ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్, డి సి హెచ్ ఎస్ మాతృనాయక్, ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి సూపరింటెండెంట్ అరుణ కుమారి, జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి, డిప్యూటీ డిఎంహెచ్వోలు, వైద్యాధికారులు, ఎం సి హెచ్ సూపర్వైజర్లు, సిడిపివోలు, ఆశ కార్యకర్తలు, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.



# నాంపల్లి లో టీజేఎఫ్ మహాసభ పోస్టర్ల ఆవిష్కరణ

**- జలవిహార్ జర్నలిస్టుల జాతర మహాసభ జయప్రదం చేద్దాం**

**- గురుపాదం గాలెంక నల్లగొండ జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు**



**నాంపల్లి, మే, 23 (ప్రజాజ్యోతి):** 2021మే 31న తెలంగాణ రాష్ట్ర మొట్టమొదటి ప్రెష్ అకాడమీ మాజీ చైర్మన్ అల్లం నారాయణ నేతృత్వంలో కొద్దిమందితో ఏర్పాటైన తెలంగాణ జర్నలిస్టుల ఫోరం తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎత్తున ఉద్యమాన్ని నడిపించడానికి అన్ని పార్టీలను ఐక్యం చేసి, వివిధ వర్గాల ప్రజలను తెలంగాణ ఉద్యమంలో ప్రధాన పాత్ర పోషించే విధంగా ఉద్యమాన్ని నడిపి 25 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా ఈ నెల 31న హైదరాబాద్ జలవిహార్ లో జర్నలిస్టుల జాతర మహాసభ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించడానికి అల్లం నారాయణ నాయకత్వంలో, నల్లగొండ జిల్లా టీయూడబ్ల్యూజే– 143 అధ్యక్షులు గుండగోని జయశంకర్ గౌడ్ నేతృత్వంలో పోస్టర్ల ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు నల్లగొండ జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గాలెంక గురుపాదం ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం నాంపల్లి పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో టీయూడబ్ల్యూజే –143మండల శాఖ ఆధ్వర్యంలో టీజేఎఫ్ పోస్టర్ల ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టియు డబ్ల్యూజే –నాంపల్లి మండల శాఖ అధ్యక్షులు గడ్డం వెంకటేశ్వర్లు, గౌరవ అధ్యక్షులు కోట అయోధ్య, మునుగోడు నియోజకవర్గ ఉపాధ్యక్షులు కామ్మెట్టి ప్రెస్ యాదయ్య, సీనియర్ జర్నలిస్టులు తిరుమణి శేఖర్, గాలెంక వినోద్ కుమార్, గాదెపాక రవీందర్, జి లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్వో శ్రీనివాస రెడ్డిని సన్మానించిన పద్మశాలి చేనేత కార్మిక సంఘం

**భూధన్ పోచంపల్లి, మే 23 (ప్రజాజ్యోతి)** మండల నూతన తహసీల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన పి. శ్రీనివాస రెడ్డిని పద్మశాలి చేనేత కార్మిక సంఘం మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కార్మిక సంఘం అధ్యక్షులు అంకం పాండు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులందరూ చేనేత వస్త్రాలు ధరించి చేనేతకు చేయూత ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోచంపల్లి పద్మశాలి చేనేత కార్మిక సంఘం అధ్యక్షులు అంకం పాండు ప్రధాన కార్యదర్శి బొమ్మ హరిశంకర్ సహాయ కార్యదర్శి బిట్ల గణేష్ కోశాధికారి రుద్ర సూర్యప్రకాష్ చేనేత నాయకులు వేముల ఆనంద్ భోగ నరసింహ తదితరులు పాల్గొన్నారు.



# మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పీసీసీ కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్





**భువనగిరి,మే 23 (ప్రజాజ్యోతి)** తెలంగాణ రాష్ట్ర రోడ్డు భవనాల మరియు సినీ ఆటోగ్రాఫీ శాఖ మాత్యులు శ్రీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి జన్మదిన సందర్భంగా హైదరాబాద్ మినిస్టర్ కోటర్స్ లో మంత్రి,కోమటిరెడ్డి వెంకటరెడ్డి ని,పిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ ఆధ్వర్యంలో పూలమాల శాలువాలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజే యడం జరిగింది. అనంతరం భువనగిరి జిల్లాకేంద్రం లోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్ మరియు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ పేద ప్రజలు పెన్నిధి అభివృద్ధి ప్రదాత ఉమ్మడి నల్గొండ జిల్లాలో అనేక సంక్షేమ అభివృద్ధి పనులు,రూపకల్పన చేసి విద్యార్థులు కోసం నల్గొండ జిల్లాకు మహాత్మా గాంధీ యూనివర్సిటీని తీసుకొని వచ్చి ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రజలకు సాగునీటి కోసం త్రాగునీటి కోసం కృష్ణ నీళ్ల తో పేద ప్రజల దాహార్తి తీర్చి గతంలో ఎంపీగా ఉన్న సమయంలో కేంద్ర ప్రభుత్వం ద్వారా వేల కోట్ల రూ,తీసుకొని వచ్చి బీబీనగర్ ఏమ్స్ ఆసుపత్రికి,అభివృద్ధి పరిచి భువనగిరి పట్టణంలో ఉన్న కిల్ల కు 60 కోట్లతో రూప్ వే ఏర్పాటు చేయడం కోసం నిధులు మంజూరు చేయించడం,రాష్ట్రవ్యాప్తంగా నిరుపేద విద్యార్థులను ఉన్నత చదువులను తన సొంత డబ్బులతో ఖర్చు చేసి ఎంతోమంది విద్యార్థులను డాక్టర్లను ఇంజనీర్లను చేసి అనునిత్యం ప్రజా సమస్యల పరిష్కారం దిశగా ఉండే ఈ ఏకైక నాయకుడు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ఈరపాక నరసింహ పడిగెల ప్రదీప్ పల్లెల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన



**గరిడేపల్లి,మే 23(ప్రజా జ్యోతి):** జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు గరిడేపల్లి కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో ట్రైనింగ్ ఎస్సై సురేష్ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నిర్మూలనపై పాఠశాల జరుగుతున్న ఉపాధ్యాయుల వృత్యంతర శిక్షణ కార్యక్రమంలో అవగాహన సదస్సు నిర్వహించారు. విద్యార్థులకు డ్రగ్స్‌కు బానిసలై మత్తులో తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్న విధానాన్ని ఉపాధ్యాయులకు వివరించారు. డ్రగ్స్ మహమ్మారిని తరిమికొట్టడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై విద్యార్థులను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. మాదకద్రవ్యాల దుష్పరిణామాలపై స్పష్టత కలిగించి,భవిష్యత్తులో యువతను తప్పుదారుల్లోకి వెళ్లకుండా కాపాడేందుకు ఉపయుక్తంగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,పోలీస్ సిబ్బంది వీరాంజనేయులు, శ్రీను,రవీందర్,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు కృషి చేయాలి...!

**-సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్**



**మిర్యాలగూడ, మే 22, ( ప్రజాజ్యోతి ):** పేద విద్యార్థులకు ఉపాధ్యాయులు నాణ్యమైన విద్యను అందించాలని జిల్లా ఇంచార్జ్ అడిషనల్ కలెక్టర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో జరుగుతున్న ఉపాధ్యాయుల వృత్యంతర శిక్షణ కార్యక్రమాన్ని పరిశీలించారు. శిక్షణ జరుగుతున్న తీరు తెనులపై అధికారులు అడిగి వివరాలు సేకరించారు. శిక్షణ కార్యక్రమం పై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పేద విద్యార్థుల కోసం కల్పిస్తున్న సౌకర్యాలను వినియోగించుకొని వారికి నాణ్యమైన విద్య అందించాలని కోరారు. మారుతున్న కాలానికి అనుగుణంగా అభ్యాసన ప్రక్రియలు చేపిస్తూ విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికి తీయాలని కోరారు. పాఠశాలల సమస్యలు తీర్చేందుకు తాను నిరంతరం అందుబాటులో ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ లు లావూరి బాలు నాయక్, బాలాజీ నాయక్, వరలక్ష్మి, పలు మండలాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బైక్ అద్భుతప్పి పెయింటింగ్ వర్క్ మృతి



**మునుగోడు: మే, 23, (ప్రజా జ్యోతి )** మండల పరిధిలో ని పందుల నరసింహ తండ్రి గాలయ్య,వ యసు 26 సంవత్సరాలు, కులం ఎస్సీ మాదిగ, అనే వృత్తిరీత్యా పెయింటర్ గా పనిచేస్తున్నాడు. ప్రతిరో జు ఉదయం పెయింటింగ్ పనికి పోయి తిరిగి సాయంత్రం ఇంటికి వస్తుంటాడు. అదే మాదిరిగా నిన్న అనగా తేదీ 22.5.2025 రోజున ఉదయం పెయి ంటింగ్ పనికి కి పోయి తిరిగి సాయంత్రం అందాజా 7:30 గంటల సమయంలో అతని యొక్క పల్సర్ బైక్ నెంబం Y%TG% 05 2902 గల బైకుపై ఇంటికి వస్తుండగా, మార్గమధ్యలో మునుగోడు శివారులోని శిరస్సు మారయ్య కోళ్ల ఫారం వద్దకు వచ్చేసరికి అతను అతని బైక్ ని అతి వేగంగా జాగ్రత్తగా నడిపి అదుపు చేయలేకపోవడ ంతో, అట్టి పల్సర్ బైకు ముందు వెళ్తున్న ఎడ్ల బండికి వెనక నుండి టక్కర్ ఇవ్వగా సదరు పందుల నరసింహం కడుపులో మరి యు ఇతర భాగాల్లో రక్త గాయాలు కాగా, వెంటనే చికిత్స గురించి నల్గొండలోని సాయి శ్రీనివాస్ హాస్పిటల్ కు తరలించగా అక్కడ చికిత్స పొందుతూ ఈరోజు అనగా తేదీ 23. 5. 2025 రోజున రాత్రి 01:30 గంటల సమయం లో చికిత్స పొందుతూ చనిపో ం-ంనాడు ఇట్టి విషయంలో మృతుని తల్లి పందుల ధనమ్మ ఫిర్యాదు ఇవ్వగా కేసు నమోదు చేసి వెంటనే విచారణ జరుపుతున్నా అని మునుగోడు ఎస్సై ఇరుగు రవి తెలిపారు

# నిడమనూరులో దొంగల భీభత్సం

**-వ్యవసాయ మోటార్ల కేబుల్ వైర్లు టార్గెట్,**

**-సుమారు 250మోటార్లు సంబంధించిన కేబుల్ వైరు చోరీ..**

**-సుమారు వాటి విలువ రూ.4.5లక్షలు విలువ పై చిలుకు**

**-ఉదయం రెక్కీ.. రాత్రి దొంగతనాలు**

**-గ్రామాల్లో పోలీస్ పెట్రోలింగ్ పెంచాలని ప్రజల వేడుకోలు**







**నిడమనూరు,మే23(ప్రజాజ్యోతి) :** మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో దొంగలు రెచ్చిపోతున్నారు. వరుస దొంగతనాలతో ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. కొన్ని రోజులుగా నిడమనూరు మండల కేంద్రంతో పాటుగా గ్రామాల్లో పొలాలలో బావులు,బోరు బావులు వద్ద మోటార్లు కు సంబంధించిన త్రిఫేజ్ కేబుల్ వైరు (కాపర్ వైరు)చోరీకి గురువుతున్నాయి. దీంతో రైతులు కంటి మీద కునుకు లేకుండా గడుపుతున్నారు. పగటిపూట, రాత్రి వేళల్లో వ్యవసాయమోటార్ లక్ష్యంగా చేసుకొని దొంగలు చోరీలకు పాల్పడుతున్నారు. అయితే పగటి పూట రెక్కి నిర్వహించి రాత్రి వేళలో చోరీలకు పాలడుతున్నట్లు తెలుస్తోంది. పలు ప్రాంతాల్లో గొర్రెలు, మేకలు,గేదెలు సైతం అపహరణకు గురైన
ఘటనలు ఉన్నాయి.

**-దొంగతనాల తీరు ఇలా..**

నిడమనూరు మండల పరిధిలోని నర్సింహ్మాలగూడెం వద్ద లోని ఇంటి ముందు పెట్టిన బైక్, ముకుందాపురంలో కూడా ఇంటి ముందు పెట్టిన బైక్ చోరీకి గురైయ్యాయి. మండల కేంద్ర శివారులోని ప్రధాన రహదారి వెంట ఉన్న 3వ నెంబర్ కాల్వ వద్ద కిరాణా దుకాణంలో గుర్తు తెలియని వ్యక్తులు బైక్ పై వచ్చి కిరాణ దుకాణానికి రంధ్రం చేసి చోరీ పాల్పడ్డారు. మండల కేంద్రంతో పాటుగా మండలంలోని రాజన్నగూడెం గ్రామ శివారులోని పార్వతీపురం వద్ద 30మంది రైతుల వ్యవసాయ మోటార్ల కేబుల్ వైరు,తుమ్మడం శివారులోని పార్వతీపురం శివారులోని60 మంది రైతుల వ్యవసాయ మోటార్ల కేబుల్ వైరు ,మార్లగడ్డ క్యాంపు,కుంటిగోర్లగూడెం,వడ్డెరీగూడెం ,వల్లభాపురం ,గ్రామాల శివారులోని వాగు వద్ద ఏర్పాటు చేసిన వ్యవసాయ మోటార్ లకు చెందిన 100-120మంది రైతులు వ్యవసాయ మోటార్లు స్టార్టర్ కేబుల్ వైరు,బాలాపురం,మార్లగడ్డక్యాంపు పలు గ్రామాల్లో మరో 50వ్యవసాయ మోటార్లకు ఏర్పాటు చేసిన స్టాటర్లు, సర్వీస్ వైర్లు దొంగిలిస్తున్నారు. గత రెండేళ్ల క్రితం రాజన్నగూడెం చిలుకల వాగుల వెంట వ్యవసాయ మోటార్ అవసరాల నిమిత్తం ఏర్పాటు చేసిన 100 కేవి ట్రాన్స్ ఫార్మర్లు పగలగొట్టి ఆయిల్, కాపర్ వైర్లు దొంగిలించారు. సుమారు రూ. 2లక్షల విలువ కలిగిన ట్రాన్స్ ఫార్మర్ కాపర్ వైరు ను దొంగిలించారు. దీంతో రైతు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

**-సీసీ కెమెరాలపై నిర్లక్ష్యం..**

ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానం. కాని నిడమనూరు మండల కేంద్రానికి మాత్రమే సీసీ కెమెరాలు పనిచేస్తున్నా దొంగలను గుర్తించడం కష్టంగా మారుతుందని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో వ్యాపారస్తులు, ముఖ్య ప్రజా ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల సభ్యులతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేవిధంగా పోలీసులు చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు. కానరాని పోలీస్ పెట్రోలింగ్
మండలంలో 29 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. ప్రతి రోజూ ఏదో ఒక్కచోట గత వారం పది రోజుల క్రితం నుంచి వ్యవసాయ మోటార్ లో కేబుల్ వైరు దొంగతనాలు జరుగుతున్న సంఘటనలు చోటుచేసుకుంటున్నాయి. అయితే గతంలో పోలీసులు రాత్రి వేళలో పెట్రోలింగ్ నిర్వహించే వారు. కొన్ని నెలలుగా పోలీసులు గ్రామాలకు వెళ్ల డంలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు.

**పొలం వద్ద మోటార్ కేబుల్ వైరు ఎత్తుకెళ్లారు:**

**మజ్జిగపు వెంకట్ రెడ్డి, రైతు, రాజన్నగూడెం**

రెండు రోజుల కిందట మా పొలం వద్ద ఉన్న వ్యవసాయ మోటారు కేబుల్ వైరు గుర్తుతెలియని దుండగులు దొంగిలించారు. మోటారుకు కేబుల్ వైరు మీటర్ రూ. 250 లు, సుమారు పది మీటర్ల రూ. 2500 లు చొప్పున ఖర్చు చేసి ఏర్పాటు చేసుకున్నాం. పొలం కాపాడుకోవడానికి మళ్లీ మోటారు కేబుల్ వైరు కొనాల్సిన పరిస్థితి రావడంతో ఆర్థికంగా ఇబ్బందిపడాల్సి వస్తుందని నిడమానూరు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేస్తాం.

**- మోటార్ల కేబుల్ వైరులు చోరీ అవుతున్నాయి:**

**కసిరెడ్డి లచ్చిరెడ్డి, రైతు, రాజన్నగూడెం**

గ్రామాల్లో వ్యవసాయ మోటార్,బావులు పెట్టిన కేబుల్ వైరు గుర్తు తెలియని దుండగులు దొంగిలిస్తున్నారు. చాలా మంది రైతుల మోటారు కేబుల్ వైరు చోరీ గురి అయినాయి. టొక్క కేబుల్ వైరు విలువ రూ. 250-300లు ఉండడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రతి గ్రామాల్లోని ప్రధాన కూడళ్లల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని కోరారు.

# రామన్నపేటలో ఘనంగా కోమటిరెడ్డి జన్మదిన వేడుకలు

రాష్ట్ర రోడ్లు భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి లి జన్మదిన వేడుకలను రామన్నపేట మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో సుభాష్ సెంటర్లో వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ యొక్క సందర్భంలో కేక్ కట్ చేసి అందరు కార్యకర్తలు మిఠాయి పంపిణీ చేసి సంబరాలు చేసుకోవడం జరిగింది అదేవిధంగా స్థానిక ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో లిమండల కాంగ్రెస్ అధ్యక్షులు రామన్నపేట వలిగొండ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సీరిగిరెడ్డి మల్లారెడ్డి ,మరియు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు , ఎండి జమీరుద్దీన్ జిల్లా కాంగ్రెస్ నాయకులు పున్న రమేష్, జీనుకాల ప్రభాకర్ వనం చంద్రశేఖర్ ,,దొమ్మాటి లింగారెడ్డి వెల్లంకి గ్రామ శాఖ అధ్యక్షులు ఐటిపాముల పెద్దులు సూరారం గ్రామ శాఖ అధ్యక్షులు సైదులు యాదవ్ గంపల రామచంద్రారెడ్డి అయ్యారపు నర్సిరెడ్డి గురిజాల అంజిరెడ్డి ఎండి రేహాన్ అక్రమ్ సాగర్లో సైదులు యాదవ్ నాసర్ కుమార్ కోట సుధాకర్ కేశవదాసు వెంకటేశం జిఎస్ యాదవ్ కొత్త పెల్లి కొత్త పెల్లి అబ్రహం కుమార్ ఎండి రిజ్వాన్ లే కల ప్రవీణ్ మేడి సాయిలు గురుకు శివ వెంకటేశం పెద్దగోని వెంకటేశం అమర్ దాసిరెడ్డి వెంకటరమణారెడ్డి కొమ్ము శేఖర్ గుజ్జుల ప్రసాద్ మెట్టు శంకరయ్య గోసుల ప్రసాదె లవణం సాయి రాజు పాల్గొనడం జరిగింది.

